విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 153 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## ఆదివాసి మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్మూదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

పట్నా,
దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి

-మిగతా 3 లో






## గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం

- అచ్చిరాని పాలనలో 30 సంవత్సరాలు వెనక్కుపోయాం
- రూ. 30 వేల కోట్లు ఇసుక దోపిడీ చేశారు
- అధికారులను మార్చిమార్చి సమయాన్ని వృథా చేశారు
- ఏపీ సీఎం నారా చంద్రబాబు

అమరావతి,
ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు మహా ఉద్యమంలా మునుపెన్నడూ చూడాని చైతన్యంతో ఓట్లు వేశారన్నారు.

-మిగతా 3 లో




## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్

సంగారెడ్డి,
కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

-మిగతా 3 లో




## పతంజలికి యజమాని నేను కాదు..

- ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదే
- రామ్‌దేవ్ బాబా కీలక ప్రకటన

న్యూఢిల్లీ,
పతంజలి యాజమాన్యానికి సంబంధించి యోగా గురువు బాబా రామ్‌దేవ్ పెద్ద విషయం చెప్పారు. లక్షల కోట్ల రూపాయల ఆస్తులకు తాను గానీ, ఆచార్య బాలకృష్ణకు గానీ యజమాని కాదని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. హరిద్వార్‌లోని పతంజలి యోగపీఠ్‌లో స్టెక్లింగ్ చేస్తున్న ఆయన కంపెనీ యాజమాన్య

-మిగతా 3 లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే



- కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా తెలంగాణ రాష్ట్రం
- కేసీఆర్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బీజేపీ నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,
మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు

-మిగతా 3 లో



## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నగరాల్లో రెండోస్థానం

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వాయు నాణ్యత అత్యంత దారుణంగా క్షీణించింది. మూడవ రోజు వరుసగా సీవియర్ కేటగిరీ నమోదు చేసింది. ప్రపంచంలో అత్యంత కలుషితమైన రెండవ నగరంగా ఢిల్లీ నిలిచింది. ఢిల్లీలో ఇవాళ ఉదయం ఏడు గంటలకు ఎయిర్

-మిగతా 3 లో

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

- బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
- ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం



భైంసా,
నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి

-మిగతా 3 లో

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం



- ఉల్లికి సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ
- పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటాం
- మహా రైతులతో వీడియో కాల్‌లో' రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా పథకాలు రచిస్తూ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సైతం మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర రైతులతో వీడియో కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను

-మిగతా 3 లో

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

- దేశ రాజధాని ఢిల్లీలో కౌన్సిల్ భేటీ
- 2025-26 బడ్జెట్‌పై చర్చించే అవకాశం




న్యూఢిల్లీ,
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల

-మిగతా 3 లో

## వరి సాగులో తెలంగాణ అగ్రస్థానం


**7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్,**
వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. “అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం. వడ్లు ఆరపోసిన దగ్గర రైతులు ఆందోళన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు ఉండొచ్చు. రాష్ట్రంలో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఉండొచ్చు. మీ ఆధిపత్య పోరు కోసం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయొద్దు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండి..కృత్రిమ ఆందోళనతో శునకానందం పొందడం సరికాదు. సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తాం. రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలు మానుకోవాలి” అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఇస్రోకు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే..?

**ఇస్రో 55 పెట్టుబడులు నాసాకు ఒక్క బడ్జెట్‌తోనే సమానం**




**న్యూఢిల్లీ, నవంబర్ 15 (ఆర్ఎన్ఎ)**
చంద్రయాన్, మంగళ్‌యాన్‌లతో సామాన్యులను సైతం సైన్స్ వైపు ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. 2014-2024 మధ్య కాలంలో మన దేశ జీడీపీకి అంతరిక్ష రంగం నుంచి 60 బిలియన్ డాలర్లు సమకూరింది. జాతీయ రోదసి దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, రోదసి రంగంలో 400కుపైగా ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. వీటి వల్ల 6.3 బిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుండగా, 47 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ప్రపంచంలో అతి పెద్ద రోదసి ఆర్థిక వ్యవస్థల్లో మన దేశం ఎనిమిదో స్థానంలో ఉంది. 2024నాటికి మన దేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.6,700 కోట్లు. ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో ఇది 2-3 శాతం కాగా, వచ్చే దశాబ్దానికి దీనిని 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే నాసా బడ్జెట్ కన్నా ఇస్రో బడ్జెట్ 15 రెట్లు ఎక్కువ. ఇస్రోను స్థాపించి 55 ఏండ్లు అవుతున్నది. ఈ మొత్తం కాలంలో ఇస్రో పెట్టుబడులు నాసా ఒక ఏడాది బడ్జెట్ కన్నా తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా, నాసా వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల కర్ణాటక విద్యార్థులతో మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భాగస్వాములైన దేశాలతో ఆధిపత్యం కోసం పోరాడటం కన్నా దేశానికి సేవ చేయడంపైన మాత్రమే ఇస్రో దృష్టి సారించిందన్నారు.

## ఖాపూపూర్ అడవుల్లో పులి సంచారం కలకలం



**నిర్మల్,నవంబర్ 15 (ఆర్ఎన్ఎ)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ అడవుల్లో సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఫారెస్ట్ అధికారులు అడవిలో ఏర్పాటు చేసిన కెమెరాల్లో పులి సంచరిస్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో ఖానాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. ఒంటరిగా ఎవరూ అడవిలోకి వెళ్లొద్దని, సాయంత్రం త్వరగా ఇండ్లకు చేరుకోవాలని చూసుకోవాలని సూచించారు. అటవీశాఖ అధికారుల హెచ్చరికతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పెద్ద పులి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని భయపడుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి పులిని బంధించాలని కోరుతున్నారు.

# గ్రూప్-3 నిర్వహణకు సర్వం సిద్ధం

**-ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ**
**- రేపటినుంచి రాతపరీక్షలు**
**- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేత**
**- ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులకు అనుమతి**

**హైదరాబాద్**
రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఆది, సోమవారాల్లో రాతపరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సర్వంసిద్ధం చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆదివారం రెండు విడతల్లో ఉదయం, మధ్యాహ్నం, సోమవారం ఒకే విడత ఉదయం మాత్రమే రాతపరీక్షలను టీజీపీఎస్సీ నిర్వహించనుంది. ఈనెల పదో తేదీ నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆదివారం ఉదయం మొదటి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశమున్నది. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారి కోసం 1,401 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రూప్-3లో మొత్తం మూడు పేపర్లున్నాయి. ఆదివారం ఉదయం మొదటి విడతలో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీఎస్ పేపర్, మధ్యాహ్నం రెండో విడతలో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేపర్లకు పరీక్షలు జరుగుతాయి. సోమవారం ఉదయం విడతలో ఎకానమి, డెవలప్‌మెంట్ పేపర్‌కు పరీక్షను టీజీపీఎస్సీ నిర్వహిస్తుంది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మొదటి విడతలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. రెండో విడత మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం 2.30 గంటల వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతి ఉండబోదు. మొదటి రోజు తెచ్చిన హాల్‌టికెట్‌ను మిగతా రోజు జరిగే పరీక్షకు కూడా తేవాలని అధికారులు సూచించారు. హాల్‌టికెట్‌లో ఉన్న నిబంధనలను పాటించాలని కోరారు. సాంకేతికంగా ఏమైనా సమస్యలుంటే టీజీపీఎస్సీ హెల్ప్‌డెస్క్ 040-23542185, 040-23542187 నెంబర్లతో పాటు మెయిల్‌ను సంప్రదించాలని సూచించారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

# మైనర్ భార్యతో లైంగిక సంబంధం అత్యాచారమే

**-సమ్మతి వయస్సు 18 ఏళ్లు పైబడి ఉంది**
**-అలాంటివాటికి రక్షణ చట్టం అంగీకరించదు**
**-బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ సంచలన తీర్పు**

**బాంబే,**
ఏకాభిప్రాయంతో మైనర్ భార్యతో సెక్స్ చేసిన అది అత్యాచారంగానే పరిగణించబడుతుందని బాంబే హైకోర్టు తీర్పు చెప్పింది. అలాంటి చర్యలకు సంబంధించిన చట్టపరమైన రక్షణ చట్టం అంగీకరించదని చెప్పింది. తన భార్యపై అత్యాచారం చేసిన వ్యక్తికి 10 ఏళ్ల శిక్షను సమర్థిస్తూ బాంబే హైకోర్ట్ నాగ్‌పూర్ బెంచ్ వ్యాఖ్యానించింది. సమ్మతి వయస్సు 18 ఏళ్లు పైబడి ఉందని పేర్కొంటూ, న్యాయమూర్తి జిఎ సనప్‌తో కూడిన ధర్మాసనం ఇలా వ్యాఖ్యానించింది. 18 ఏళ్ల కన్నా తక్కువ వయసు ఉన్న అమ్మాయితో లైంగిక సంబంధం పెట్టుకోవడం అత్యాచారంగా పరిగణించాల్సిందే అని, ఆమెని వివాహం చేసుకున్నా, లేకున్నా సంబంధం లేదని చెప్పింది. భార్య లేదా భార్యగా చెప్పబడుతున్న అమ్మాయి వయసు 18 ఏళ్ల కంటే తక్కువ ఉన్నప్పుడు భార్యతో ఏకాభిప్రాయ శృంగారం చేశామంటే రక్షణ చట్టాలు అందుబాటులో ఉండవని హైకోర్టు నొక్కి చెప్పింది. కింది కోర్టు విధించిన 10 ఏళ్ల శిక్షను హైకోర్టు సమర్థించింది. కేసు వివరాల ప్రకారం.. వ్యక్తి బలవంతంగా లైంగిక సంబంధం పెట్టుకున్నాడు,




ఫలితంగా బాలిక గర్భం దాల్చింది. అయితే, వీరిద్దరి వివాహ సంబంధం చెడిపోవడంతో భార్య సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేసింది. వారిద్దరి మధ్య పెళ్లి జరిగినప్పటికీ.. ఆ వ్యక్తి ఆమె సమ్మతికి వ్యతిరేకంగా లైంగిక సంబంధం పెట్టుకున్నాడని బాధితురాలు చేసిన ఆరోపణల్ని దృష్టిలో పెట్టుకున్న కోర్టు, అది అత్యాచారం అని పేర్కొంది. ప్రస్తుతం బాధితురాలు మహారాష్ట్ర వార్ధాలో ఆమె తండ్రి, సోదరీమణులు, అమ్మమ్మతో కలిసి నివసిస్తోంది. బాధితురాలు ఈ పరిణామం నుంచి బయటకు వచ్చే సమయానికి ఆమెకు 3-4 ఏళ్లు నిందితుడైన వ్యక్తితో శృంగార సంబంధం ఉంది.కుటుంబ పరిస్థితుల కారణంగా సమీపం పట్టణానికి వలస వచ్చిన అమ్మాయిని, నిందితుడు అనుసరించాడు. ఆమెని పికప్ డ్రాప్ చేసేవాడు. చివరకు ఆమెను లైగింకంగా వాడుకున్నాడు. ఫలితంగా ఆమె గర్భం దాల్చింది. మొదట్లో నిందితుడు అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడు. నిందితుడు తన ఇరుగుపొరుగు సమక్షంలో అద్దె ఇంటిలో ఆమెకు శ్రీమంతం చేశాడు. ఆ తర్వాత నుంచి అమ్మాయిపై శారీరక దాడులు చేయడం ప్రారంభించాడు. అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమెకు పుట్టబోయే బిడ్డ వేరే వ్యక్తి వల్ల కలిగిందని ఆరోపించాడు. వేధింపులు తట్టుకోలేక బాధితురాలు 2019లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేశారు. తమ లైంగిక సంబంధం అంగీకారంతోనే జరిగిందని నిందితుడు ఆరోపించాడు. ఈ కేసులో నేరం జరిగిన సమయంలో బాధితురాలి వయసు 18 ఏళ్ల కన్నా తక్కువగా ఉందని కోర్టు నిర్ధారించింది. డీఎన్ఏ నివేదిక కూడా పుట్టిన బిడ్డ వీరిద్దరికే పుట్టినట్లు కోర్టు నిర్ధారించింది. కింది కోర్టు విధించిన శిక్షను సమర్థించింది.

# రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలు

**-రాజధాని ఢిల్లీలో మరో దారుణమైన సైబర్ క్రైమ్**
**-రిటైర్డ్ ఇంజనీర్‌ను డిజిటల్ అరెస్ట్ చేసిన నేరగాళ్ళు**
**-రూ.10 కోట్లు కొల్లగొట్టిన స్కామర్లు**

**న్యూఢిల్లీ,**
దేశంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సైబర్ క్రైమ్ పోలీసులు ఎంత పగడ్బందీగా చర్యలు చేపట్టినా నేరస్థులు మరింత రెచ్చిపోతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో మరో దారుణమైన సైబర్ క్రైమ్ వెలుగు చూసింది. 70 ఏళ్ల రిటైర్డ్ ఇంజనీర్‌ను ఎనిమిది గంటల పాటు డిజిటల్ అరెస్ట్ చేసి రూ.10.3 కోట్లు కొల్లగొట్టారు. అసలు విషయం తెలిసి బాధితుడు లబోదిబో అంటూ పోలీసులను ఆశ్రయించాడు. ఢిల్లీలోని రోహిణి ప్రాంతానికి చెందిన 70 ఏళ్ల రిటైర్ట్ ఇంజనీర్‌ని సైబర్ నేరగాళ్లు ఎనిమిది గంటల పాటు డిజిటల్ అరెస్ట్ చేశారు. ముంబై పోలీస్ అధికారులమంటూ సైబర్ నేరగాళ్లు మొబైల్‌కు ఫోన్ చేశారు. మీ పేరు మీద డ్రగ్స్ పార్శిల్ వచ్చిందంటూ బెదిరింపులకు దిగారు. వీడియో కాల్ కోసం స్కైప్‌ని డౌన్‌లోడ్ చేయాలంటూ హడలెత్తించారు. దుండగుల సూచనలు అనుసరించిన వెంటనే.. వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేశారు. అనంతరం ఎనిమిది గంటల పాటు బెదిరింపులతో చెమటలు పట్టించారు.



తైవాన్ నుంచి నిషేధిత మందుల పార్శిల్ వచ్చిందని.. ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామంటూ సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు దిగారు. ఒక గదిలో బంధించి మొబైల్ లేదా ల్యాప్‌టాప్ కెమెరా ముందు కూర్చోవాలని బెదిరించారు. అనంతరం మరొక గ్రూప్ ఫోన్ చేసి సాయం చేస్తామంటూ లైన్‌లోకి వచ్చి రూ.10 కోట్ల 30 లక్షల నగదును వారి ఖాతాల్లో జమ చేసుకున్నారు. నగదు చేరగానే కాల్ కట్ చేశారు. వెంటనే వివిధ ఖాతాల్లోకి నగదును నేరగాళ్లు బదిలీ చేసేసుకున్నారు. అంతా అయిపోయాక బాధితుడు లబోదిబో అంటూ భోరుమన్నాడు. భారీ మోసాన్ని గుర్తించిన బాధితుడు సహాయం కోసం పోలీసులను సంప్రదించాడు. వెంటనే కేసును సైబర్ బృందానికి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు%ొా% రూ.60 లక్షల మొత్తాన్ని స్తంభింపజేశారు. మిగిలిన మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం..బాధితుడు ఒక ప్రతిష్టాత్మక కళాశాల పూర్వ విద్యార్థిగా గుర్తించారు. అలాగే అనేక కంపెనీల్లో ఉన్నత స్థానాల్లో పని చేసిన అనుభవం ఉంది. కొరియర్ పేరుతో సైబర్ నేరగాళ్లు ట్రాప్‌లోకి దింపారని వెల్లడించారు. తదుపరి విచారణ జరుగుతోందని పోలీసులు స్పష్టం చేశారు.దేశంలో సైబర్ నేరాలు పెచ్చుమీరుతున్నాయి. రోజుకో కొత్తరకం మోసాలు వెలుగు చూస్తున్నాయి. డిజిటల్ అరెస్ట్ ఇలాంటిదే. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేసి.. పోలీసులమనో లేదంటే దర్యాప్తు అధికారులమనో బెదిరిస్తారు. బ్యాంకు ఖాతా, సిమ్ కార్డు, ఆధార్ కార్డు వంటివి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వినియోగించుకున్నారని హడలెత్తిస్తారు. విచారణ పూర్తయ్యేంతవరకు అక్కడి నుంచి కదలటానికి వీల్లేదని కంట్రోల్‌లో పెట్టుకుంటారు. డబ్బులు చెల్లిస్తే వదిలేస్తామని చెబుతారు. వారి ఖాతాలోకి డబ్బులు జమయ్యాక విడిచిపెడతారు. ఇలా మనిషిని ఎక్కడికీ వెళ్లనీయకుండా.. ఒకరకంగా అరెస్ట్ చేసినట్టుగా నిర్బంధించటమే ‘డిజిటల్ అరెస్ట్’. దర్యాప్తు అధికారులమని తొందర పెట్టటం వల్ల కంగారుపడి, ఏది ఎక్కడికి దారితీస్తోందనే భయంతో జేబులు గుల్ల చేసుకుంటున్నారు.

# ఆదివాసి మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

(మొదటి తరువాయి)

గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

# గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం

(మొదటి తరువాయి)

13.5శాతం గ్రోత్ గతంలో సాధించామని తెలిపారు. “2019లో ఒక్కఛాన్స్ అనేమాట చెప్పి అధికారంలోకి వచ్చారు.. నాకు నాలుగు అయిదు నెలలు పట్టింది. జరిగింది చూస్తే అనుకున్న దానికన్నా ఎక్కవ విధ్వంసం జరిగింది” అని తెలిపారు. జీవోలు పెట్టలేదని, సీఏజీకి కూడా లెక్కలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విభజన కన్నా ఈ అయిదు సంవత్సరాలు ఎక్కవ విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని చెప్పారు. అసమర్ధ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారని విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని.. దీంతో డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7. 25 పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కరెంట్ కొన్నారన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఇసుకపైనా వ్యాపారం చేశారని.. దోపిడీ చేశారని ఆరోపించారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోపిడీ చేశారన్నారు. మద్యంలో ఇలా కూడా చేయొచ్చు అని మొదటి సారి చూశానన్నారు. వీళ్లదే మ్యానుఫ్యాక్చరింగ్, వీరే రవాణా, వీరే అమ్మారన్నారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లేదని.. సాయంత్రానికి ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు రావాలన్నారు. మొన్నటి వరకూ సైకో బ్రాండ్ దొరికిందని... ఇప్పుడు అన్ని దొరుకుతున్నాయనిసీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. 1994 ఆర్థిక మంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30 ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మిమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ మొఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు

# బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

(మొదటి తరువాయి)

ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు. దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే.. తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించచారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట.

## పతంజలికి యజమాని నేను కాదు..

(మొదటి తరువాయి)

హక్కులకు సంబంధించిన మొత్తం విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదేనని, వారే లబ్ధిదారులని అన్నారు. పతంజలి ఆస్తులపై కూడా కొందరికి చెడు చూపు ఉందన్నారు. స్వదేశీ కంపెనీ ప్రయాణం గురించి.. దాని సామ్రాజ్యం గురించి కూడా వివరించారు.లక్షల కోట్ల విలువైన ఈ పతంజలి సామ్రాజ్యం మొత్తం, ఇంత పెద్ద ఆచారం ఎలా వచ్చిందో, దాని యజమాని ఎవరు అని ప్రజల దృష్టిలో ఉందని రామ్‌దేవ్ అన్నారు. నిరామయం, యోగా గ్రామ్, పతంజలి యోగపీఠ్, పతంజలి గురుకులం, పతంజలి వెల్‌నెస్, యూనివర్సిటీ మొదలైన వందలాది సేవా సంస్థలను తాము నడుపుతున్నట్లు గుర్తుచేశారు. ఈ పనులతో పాటు, తాము ఈ ప్రచారాన్ని చాలా దూరం తీసుకెళ్లామని చెప్పారు. నేడు మనం దేశం మొత్తం మీద 100కి పైగా పెద్ద సంస్థలను స్థాపించినట్లు తెలిపారు. క్యాపిటల్ మార్కెట్‌లో దీని మొత్తం వాల్యుయేషన్ రూ. లక్ష కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని వెల్లడించారు.మన యోగా గురువు సోదర సోదరీమణులు లక్షకు పైగా చోట్ల యోగాను ముందుకు తీసుకెళ్తున్నారని బాబా రామ్‌దేవ్ అన్నారు. ఇందులో ఇక్కడ కనీసం 10 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లా స్థాయిలో 20–25 లక్షల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. నేడు కనీసం 25 లక్షలకు పైగా సీనియర్ యోగా ఉపాధ్యాయులు తమతో కలిసి సేవ చేస్తున్నారన్నారు. విద్యా బానిసత్వం, ఆర్థిక సైద్ధాంతిక బానిసత్వం నుంచి విముక్తి పొందడానికి తాము ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

(మొదటి తరువాయి)

క్వాలిటీ ఇండెక్స్ 498గా నమోదు అయ్యింది. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఎయిర్ క్వాలిటీ 770గా రికార్డు అయ్యింది. ఢిల్లీలోని జహంగిర్‌పురి, బవానా, వాజిర్పుర్, రోహిణి, పంజాబీ బాగ్ ప్రాంతాల్లో అత్యధిక స్థాయిలో కాలుష్యం నమోదు అయ్యింది. ఢిల్లీలోని పాలమ్, సఫ్దార్‌జంగ్‌లో 500ఎం, 400ఎం విజిబులిటీ నమోదు అయ్యింది. ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ఆ రాష్ట్ర సీఎం ఆతిషి ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. ప్రైమరీ స్కూళ్ల పిల్లలకు క్లాసులు ఆన్‌లైన్‌లోనే కొనసాగనున్నట్లు ఆమె తెలిపారు. మరో వైపు విజిబులిటీ సరిగా లేని కారణంగా విమానాలు, రైళ్ల రాకపోకలకు జాప్యం ఏర్పడుతోంది.

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

(మొదటి తరువాయి)

స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ది అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా%% రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

(మొదటి తరువాయి)

ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే సిఫార్సులను ఆర్థికమంత్రిశాఖ స్వీకరించనుంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సహా ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్‌లో ఏపీకి భారీ ఆర్థిక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. ఈసారి కూడా ఏదొక సాయం చేయొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో తెలుగు దేశం పార్టీ కీలక రోల్ పోషిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత దక్కొచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 21న జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్‌తో పాటు పలు కీలక సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. ఆరోగ్యం, బీమాపై జీఎస్టీ మినహాయింపుపై నిర్ణయం తీసుకునే ఛాన్సుంది. అలాగే సాధార వస్తువులపై కూడా పన్ను రేట్ల హేతుబద్ధీకరణను పరిగణించవచ్చని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రుల ప్యానెల్ నుంచి వచ్చే సిఫార్సుల ఆధారంగా రేట్లను 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించవచ్చని సమాచారం.గత బడ్జెట్‌లో బీహార్, ఏపీకే కేంద్రం ప్రాధాన్యత ఇచ్చిందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. మిత్రులను మచ్చిక చేసుకునేందుకు మిగతా రాష్ట్రాలను పట్టించుకోలేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. 2025లో ప్రకటించబోయే బడ్జెట్‌లోనైనా ఏవైనా మెరుపులు ఉంటాయేమో చూడాలి.

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీకి చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ ఎన్నికల్లో గెలిపిస్తే పలు హామీలు అమలు చేస్తామని వారికి చెప్పారు. వచ్చే డబ్బులతో తమ బిడ్డలను ఏం చదివిస్తామో.. ఏం తిండి పెడతామో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర రైతుల కోసం మహావికాస్ అఘాడీ కూటమి చారిత్రాత్మక అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సోయాబీన్ కు క్వింటాలుకు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తామని చెప్పారు. ఉల్లికి కూడా సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పత్తికి కూడా మద్దతు ధర ఇచ్చి ఆ రైతులను సైతం ఆదుకుంటామని చెప్పారు. గత మూడు ఎన్నికలలో సోయాబీన్ కు రూ.6వేల రూపాయలు ఎంఎస్పీ ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసిందని చెప్పారు. కానీ నేటికీ రైతులు తమ రక్తం, చెమటతో పండించిన సోయాబీన్ కు రూ.3వేల నుండి రూ.4వేల రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు

## సంపాదకీయం

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ భూసేకరణ తీరు!


భూసేకరణ విషయంలో గత బిఆర్ఎస్ అనుసరించిన నిరంకుశ విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోంది. రైతులను భూములు లేకుండా చేయడం సరికాదు. ఆరార్ ప్యాకేజీ ఇవ్వండ కాదు..భూమికి భూమి ఇవాలన్న నిబంధనలతో ముందుకు సాగాలి. అలాగే ప్రభుత్వ భూములు ఉన్న దగ్గర మాత్రమే పరిశ్రమలు పెట్టాలి. గతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ భూసేకరణ అంతా బలవంతంగా సాగింది. రైతులను రోడ్డున పడేశారు. వారికి భూమి లేకుండా చేశారు. దీంతో రెండు నష్టాలు ప్రధానంగా జరుగనున్నాయి. ఒకటి వ్యవసాయం దెబ్బతినడంతో పాటు..రైతులు వారి కుటుంబాలు దిక్కుదివాణం లేకుండా పోతున్నాయి. బిఆర్ఎస్ హయాంలో ఇదే జరిగింది. రైతుల భూములు గుంజుకుని వారికి అరకొరగా ప్యాకేజీ ఇచ్చి రోడ్డున పడేశారు. అధికారులు బాగుపడ్డారు. లీడర్లు బాగుపడ్డారు. ఇళ్లూ, భూములు ఇచ్చిన రైతులు మాత్రం దిక్కులేని వారు అయ్యారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం భూ సేకరణ జరిగిన ప్రతి ప్రాంతంలో ఇదే జరిగింది. వైఎస్ హయాంలో గంగవరం పోర్టు కోసం జాలర్లను బలవంతంగా ఖాళీ చేయించారు. పోర్టు వచ్చింది. వారి కుటుబాల్లో మాత్రం ఉద్యోగాలు రాలేదు. వారికి సక్రమమైన రీతిలో ఆర్ఆర్ ప్యాకేజీ రాలేదు. చివరకు గంగవరం పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. మచిలీపట్నం పోర్టు కావచ్చు..పోలవరం పరాజెక్టు కావచ్చు...మరే ఇతర ప్రాజెక్టు అయినా కావచ్చు..అలాగే జరిగింది. పోలవరం నిర్వాసితులకు ఇప్పటికీ కనీసం ఇల్లు కూడా సక్రమంగా కట్టి ఇవ్వలేదు. గుంజుకున్న భూములకు భూములు ఇవ్వలేదు. మల్లన్నసాగర్ రైతుల గతి కూడా అంతే అయ్యింది. ప్రజెక్టు వచ్చాక భూములు ఉన్నవారు, కొనుక్కున్న వారు బాగుపడ్డారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు...ఇలా చెప్పుకుంటూ పోతే... అనేక ఉదాహరణలు మన కళ్లకు కనబడుతున్నాయి. ఎక్కడా భూములు ఇచ్చిన వారు బాగపడలేదు. భూములు తీసుకున్న వారు, ఆ చుట్టుపక్కల కొనుక్కున్న వారు మాత్రమే బాగుపడ్డారు. ఇప్పుడు కూడా లగచర్లలో ఏర్పాటయ్యే ఫార్మా కంపెనీ ద్వారా కూడా అదే జరుగుతుంది. అందువల్ల భూసేకరణ పద్ధతి మారాలి. అవసరం కోసం భూములు ఫార్మా పరిశ్రమలు పెట్టే వారే కొనుక్కోవాలి. ఫార్మకంపెనీలకు భూసేకరణ ద్వారా భూములు ఇవ్వడం కాకుండా వేలం పాట ద్వారా కావాల్సిన భూములు కొనుగోలు చేసుకునేలా చేయాలి. కంపెనీలు పెట్టాలనుకునే వారు భూములు కొనుక్కునేలా చేయాలి. ఇకపోతే భూములన్నీ పరిశ్రమలకు కేటాయిస్తూ పోతే వ్యవసాయం దెబ్బతింటుందని గుర్తించాలి. రైతులను వ్యవసాయం చేసి, మనకు అసవరమైన ఆహారధాన్యాలు పండించేలా ప్రోత్సహించాలి. మనదేశం నూనెల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతోంది. దానినుండి బయటపడేందుకు మన భూముల్లో నూనెగింజలు పండించేలా రైతులను ప్రోత్సహిస్తే బంగారం పండుతుంది. వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు పంటలు పుష్కలంగా మన నేలల్లో పండుతాయి. ఈ పంటలను ప్రోత్సహిస్తే..అవసరాలు తీరడంతో పాటు, రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారు. వ్యవసాయాధారిత కుటీర పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించ వచ్చు. ఉపాధి, ఉద్యోగాలకు పరిశ్రమలే రావాల్సిన అవసరం లేదు. వ్యవసాయం, అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. నిరుద్యోగ సమస్య తీరగలదు. లగచర్ల విషయానికి వస్తే రైతులను సంప్రదించాలి. అఖిలపక్షంలో చర్చించాలి. అసలు ఫార్మా అవసరమా లేదా అన్నది కూడా విస్తృతంగా చర్చించాలి. ఇప్పటికే కాలుష్యంతో చస్తున్నాం. ఈ ఫార్మా కంపెనీతో కాలుష్యం పెరుగుతుంది. అందువల్ల బిఆర్ఎస్ అనుసరించిన నిరంకుశ విధానాలను రేవంత్ సర్కార్ విడనాడాలి. రైతులను రోడ్డున పడేసే కార్యక్రమాలను పక్కన పెట్టాలి. జీవనాధారమైన భూములు లాక్కొని అభివృద్ధి చేస్తామంటే... నమ్మడానికి లేదు. భూములు ఇచ్చిన రైతులు కుటుంబంతో ఎక్కడికి పోవాలి? ఎలా బతకాలి? అన్నది కూడా ఆలోచన చేయాలి. మమ్మల్ని చంపినా మా భూములివ్వం... ఇంచుభూమిని కూడా వదులుకోం అని లగచర్లతోపాటు సమీపంలోని పెచ్చెర్లగడ్డ తండా, ఆర్బీ తండా బాధిత రైతు కుటుంబాలు మొత్తుకుంటున్న వేళ, పాలకులు వారి గురించి ముందు ఆలోచించాలి. మీడియా ముందుకు వచ్చిన వారి గోడును వినాలి. వారి భూములు తీసుకోవాల్సి వస్తే..భూమికి భూమి ఇవ్వాలి. అలాగే ఇల్లుకు ఇల్లు ఇవ్వాలి. దాంతో పాటే పరిహారం కూడా ఇవ్వాలి. అల ఇవ్వడానికి వారిని ఒప్పించాలి. అంతేగాని బలవంతంగా భూసేకరణ సరికాదు. మా ఇండ్ల వద్దకొచ్చి.. మీ భూములు ఇచ్చేయండి, ఫార్మా కంపెనీ పెడుతున్నమని చెప్తున్నారు. సర్వేల పేరుతో రోజూ మా ఇండ్ల చుట్టూ తిరుగుతున్నరు. అధికారులు కూడా మా భూములు తీసుకుంటా మని బెదిరిస్తున్నరు. మాకు ఫార్మా కంపెనీ అక్కర్లేదు.. కంపెనీ పెడితే మా భూములు నాశమవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతుల బాధలను ఆలోచించాలి. ఉన్న భూములను సర్కారు లాక్కుంటే తామెలా బతకాలని బాధితులంతా గోడు వెళ్లబోసుకున్నారు. తమ ప్రాణాలు పోయినా భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. నోటీసులు కూడా ఇవ్వలేదని స్పష్టంగా చెప్తున్నారు.. ఫార్మా ఎందుకు పెడుతున్నారో చెప్పలేదని వారు తెలిపారు. 9 నెలలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని బాధితులే అంటున్నారు. ఈ ఫార్మా సిటీ వల్ల మాకున్న భూమి, ఇల్లుతో సహా సర్వం పోతుందని వాపోతున్నారు. పుట్టిన నాటి నుంచి ఈ భూములతో మాకు అనుబంధం ఉంది. ఒక్కసారిగా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలని అంటే మేం ఎక్కడికి వెళ్లాలి, ఎలా బతకాలని వారు వేస్తున్న ప్రశ్నలకు నేరుగా సిఎం రేవంత్ రెడ్డి, అధికారులు సమాధానం ఇవ్వాలి. మాకున్న పొలమే మాకు జీవనాధారం. ఫార్మా కంపెనీ కోసం మా పొలాలు కావాలని అడగడం సరికాదు. నోటికాడి కూడును లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉన్న భూమి పోతే ఎలా బతకాలి? అధికారులొచ్చి ఫార్మా కంపెనీకి భూములియ్యమంటున్నారు. మీకు మా భూములే దొరికాయా. ఉన్న భూములు ఇచ్చేసి మేమెలా బతకాలి? అలాగని మా భూములు తీసుకుంటామంటే అస్సలు ఊరుకునేది లేదు. జానెడు భూమికి కొట్టుకుసచ్చే రోజులివి. నాకున్న భూమి మొత్తం ఇవ్వమంటే ఎలా? అంటూ ఒక్కో కుటుంబం ఒక్కో గాధ వినిపిస్తోంది. నిజంగానే ఇది కన్నీటి వ్యథ. దీనిని అంతా ఆలోచించాలి. ప్రభుత్వమే తన విధానాలను మార్చుకోవాలి. రైతులను వేధించి భూములు తీసుకోవడం సిరికాదు. ఆర్ఆర్ ప్యాకేజీలు భూమికి భూమి, ఇంటికి ఇల్లు అన్న పద్ధతిలో ముందుకు రావాలి. లేదా భూములను అమ్ముకునే రైతుల నుంచి మాత్రమే సేకరించాలి.

# మితవాదులతో ట్రంప్ కొలువు



డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైతే అతగాడి ఫాసిస్టు ఎజెండాను అమలు చేస్తాడని భయపడిందంతా గద్దెనెక్కక ముందే వాస్తవ రూపం దాలుస్తోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ విజయం సంపూర్ణమైంది. ఇప్పటికే అధ్యక్ష స్థానం, సెనెట్‌ను వశం చేసుకున్న ఆ పార్టీ పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్‌లో కూడా మెజారిటీ సాధించింది. ఇది రాస్తున్న సమయానికి ఇంకా తొమ్మిది సీట్ల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉండగా 435కు గాను రిపబ్లికన్లకు సభలో కావాల్సిన మెజారిటీ 218 స్థానాల్లో విజయం లేదా ముందంజలో ఉన్నట్లు వార్తా సంస్థలు వెల్లడించాయి. పోస్టు ద్వారా వచ్చే ఓట్లకు ఎన్నికలు ముగిసిన తరువాత వారం రోజుల గడువు ఉండటంతో మెల్లగా వస్తున్న వాటి లెక్కింపు కొనసాగుతోంది. గురువారం నాటికి మొత్తం పోలైన వాటిలో 97 శాతం లెక్కింపు జరిగింది. ఇప్పటికే మెజారిటీలను బట్టి ఆ ఓట్లు ఎటు పడినా ఫలితాలు మారే అవకాశం లేదన్న అంచనాతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చేది దాదాపుగా తేలినట్లే. మరో రెండు సంవత్సరాలకు జరిగే మధ్యంతర ఎన్నికల్లో వచ్చే సీట్లను బట్టి పార్లమెంటులో మెజారిటీలు మారవచ్చు, కొనసాగవచ్చు. అప్పటి వరకు డోనాల్డ్ ట్రంప్ తన బుల్డోజర్ ఎజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. అయితే ఉభయ సభల్లో మెజారిటీలు తక్కువగా ఉన్నందున కొన్ని సందర్భాలలో అధ్యక్షుడి నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపక్ష డెమోక్రాట్లను ఆశ్రయించాల్సి ఉంటుంది. జో బైడెన్‌కు కాంగ్రెస్‌లో మెజారిటీ లేకున్నా 2022 నుంచి రిపబ్లికన్ల మద్దతుతో ముందుకు సాగిన తీరును చూస్తే ట్రంప్ కూడా అదే బాటలో నడుస్తాడని అర్ధమౌతోంది. లాంఛన ప్రాయంగా ఇంకా అధికారాన్ని స్వీకరించక ముందే ట్రంప్ తన యంత్రాంగాన్ని ఎంచుకోవటం ప్రారంభించాడు. ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ ఒక సలహాదారు. అతగాడి దగ్గర నుంచి పచ్చి మితవాదుల వరకు ఎన్నికలలో తన కోసం పని చేసిన వారిని లేదా తెర వెనుక ఉండి సహకరించిన వారి ప్రతినిధులను, తన ఎజెండాను గుడ్డిగా సమర్థించే, ముందుకు తీసుకుపోయేవారిని, తన కనుసన్నలలో తీర్పులను ఇచ్చే న్యాయమూర్తులను ఎంచుకున్నాడు. డెమొక్రటిక్ పార్టీ నుంచి ఫిరాయించిన తులసీ గబ్బార్డ్‌ను నేషనల్ ఇంటిలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించాడు. కొందరు పార్లమెంటు సభ్యులను కూడా ఎంచుకున్నందున కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఆ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. అధికారానికి వచ్చిన వంద రోజుల్లో ఏం చేయనుందీ ముందుగానే సూచన ప్రాయంగా వెల్లడించాడు. ముస్లింల మీద నిషేధం, అక్రమంగా ప్రవేశించిన లక్షలాది మంది విదేశీయులను సామూహికంగా బయటకు పంపటం, తన ఆదేశాల మేరకు 2021 జనవరి ఆరున అమెరికా అధికార కేంద్రం కాపిటోల్‌పై దాడిచేసిన వారిమీద ఉన్న కేసుల ఎత్తివేతకు క్షమాభిక్ష ప్రకటన, బైడెన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యావరణ విధానాల రద్దు వంటివి వాటిలో ఉన్నాయి. అధికార యంత్రాంగ నియామకాల తీరుతెన్నులను చూసిన తరువాత అతగాడి ఫాసిస్టు ఎజెండాను అమలు జరపటం ఖాయమనే భయాందోళనలు ప్రారంభమయ్యాయి. ఆయుధ పరిశ్రమల ప్రయోజనాల కోసం పనిచేసే ఫాక్స్ న్యూస్ జర్నలిస్టు పీట్ హెగ్‌సేత్‌ను రక్షణశాఖ మంత్రిగా నియమించిన తీరు ఆ శాఖ యంత్రాంగాన్నే నివ్వెరపరిచినట్లు వార్తలు. దాడులలో మహిళలను నియమించకూడదని, యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని క్షమించివేయటం వంటి పచ్చి మితవాద వైఖరులను పీట్ కలిగి ఉన్నాడు. తన టీవీ కార్యక్రమాలలో ట్రంప్‌ను అడ్డగోలుగా సమర్థించాడు. పాలస్తీనానా, వెస్ట్ బ్యాంకా అదెక్కడుంది అంటూ గుడ్డిగా వ్యతిరేకించిన అర్కాన్సాస్ మాజీ గవర్నర్ మైక్ హక్‌బీని ఇజ్రాయిల్‌లో అమెరికా రాయబారిగా ఎంపిక చేయటాన్ని బట్టి రానున్న రోజుల్లో పశ్చిమాసియాలో చిచ్చు కొనసాగించేందుకే ట్రంప్ నిర్ణయించుకున్నట్లు తేటతెల్లమైంది. అందుకే ఇజ్రాయిల్ నాయకత్వం ట్రంప్ విజయోత్సవాలు జరుపుకుంటోంది. పాలస్తీనా నిర్వాసితులకు సాయం చేసే ఐరాస సహాయ సంస్థకు నిధులు ఇవ్వకూడదని వాదించే మహిళ ఎలీస్ స్టెఫానిక్‌ను ఐరాస రాయబారిగా ఎంచుకున్నాడు. ట్రంపే అనుకుంటే అతని కొలువులో చేరిన వారు ఎలాంటి చర్యలకు పాల్పడతారో తెలియదు. అమెరికా ఎన్నికలు అక్కడి కార్మిక వర్గాన్ని, యావత్ ప్రపంచాన్నే ముప్పు ముంగిటకు చేర్చాయంటే అతిశయోక్తి కాదు.

# బుద్ధిజం - బ్రాహ్మనిజం: ఏదిముందూ? ఏదివెనక



బుద్ధిజం ముందా? బ్రాహ్మనిజం ముందా? అని చాలామంది తర్జన భర్జన పడుతుంటారు. ఎవరికి తోచింది వారు మాట్లాడుతూ ఉంటారు. నిజాల నిగ్గు తేల్చుకోవాలంటే ఎవరైనా సరే ఆధారాలు వెతకాలి, ఉట్టి గాలి కబుర్లతో వాస్తవాలు వెలుగులోకి రావు. దొరికిన ఆధారాలలో ఏది పాతవి ఏవి కొత్తవి అనేది నిర్ధారించుకోవాలి! అప్పుడు విషయం తేటతెల్లమవుతుంది. దేని ఆధారాలు పాతవైతే, ఆది ముందొచ్చింది అని అనుకుంటాం! ఇక వివరాల్లోకి వెళదాం %-% దొరికిన వేదాల మాన్యుస్క్రిప్టు సాధారణ శకం 1464 నాటిదని 2007లో యునెస్కో ధృవీకరించింది. 'వేదాలు, పురాణాలు అన్నీ ఆ దేవదేవుడే మనిషికి అందించాడు' -అన్న దానికి ఏ ఆధారమూ లభించలేదు అది కేవలం ఒక భావన, ఒక విశ్వాసం మాత్రమే! అది అలా ఉంచి చారిత్రిక ఆధారాలు చూస్తే అతి ప్రాచీనమైన అశోకుడి శిలా శాసనాలు, ఆ తర్వాత వచ్చిన బౌద్ధ రాజుల శాసనాలు అన్నీ ధమ్మలిపిలో ఉన్నాయి. ఆ శాసనాలు ధమ్మలిపిలో ప్రకటిస్తున్నామని ఆ శాసనాల్లోనే చివర ఎక్కడో రాసేవారు. ఆ విషయం బౌద్ధ గ్రంథాలలో కూడా ఉంది. ఇక బ్రాహ్మనిజానికి సంబంధించిన గ్రంథాలలో ఈ లిపి గురించిన ప్రసక్తే ఉండదు. మన దేశం పర్యటించిన ఇరానియన్ యాత్రికుడు, మేధావి, అల్ బరూనీ ప్రకారం పదకొండవ శతాబ్దం (జ.జు) దాకా వేదాలు రాయబడనే లేదు, కాశీలోని పాండాలు (పురోహితులు) కొందరు అశోకుని స్థూపాన్ని భీముని గధగా ప్రకటించారు. దాని మీద ఉన్న రాత (లిపి)వారికి అర్థం కాలేదు. అందువల్ల, వనవాసానికి సంబంధించిన అంశాలు దాని మీద ఉన్నాయని ప్రచారం చేశారు. అప్పటి నుండి ఈనాటి దాకా అబద్దపు ప్రచారాలలో వారిది అందెవేసిన చేయి! భారత దేశానికి సంబంధించిన పాలి/ పాక్విత్ (ప్రాకృతం) అతి పురాతనమైన భాషలు, 3400 సంవత్సరాల క్రితం ఆసియా మైనర్‌లో లభించిన హితీ - భాషా శాసనాలలో కూడా పాక్విత్ (ప్రాకృత) భాషా ప్రభావం ఉందని తేలింది. ఆ కాలం నాటి శాసనాలలో పరిశోధకులకు ఎప్పుడూ ఎక్కడా సంస్కృత భాషా శాసనాలు లభించలేదు. అందువల్ల బ్రాహ్మనిజానికి తమదైన ఒక భాషే ఉనికిలో లేదని చరిత్ర చెపుతోంది. పాలి, పాక్విత్ (ప్రాకృతం) స్థానికంగా ఉన్న ఇతర భాషలు తప్ప సంస్కృతం లేదు తర్వాత కాలంలో ఒక బౌద్ధ మేధావి భాషను సంస్కరించి - సంస్కృతం తయారు చేశాడు. సంస్కృతం అర్థం కూడా అదే! సంస్కరించబడింది అని!! ఈ ఒక్క విషయం అర్థం చేసుకుంటే చాలు. పాలి - ప్రాకృతం సంస్కరించబడినవి కావు. ప్రాకృత - అంటే ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ మూల భాషలు. బ్రాహ్మనిజానికి సంబంధించిన గ్రంథాలన్నీ సంస్కృతంలో ఉన్నాయి. అంటే, అవి భాష సంస్కరించడిన తర్వాత -తర్వాత కాలంలో రాయబడ్డాయి. బ్రాహ్మనిజానికి సంబంధించిన అతి ప్రాచీన సంస్కృత గ్రంథాలు ఎందుకు లభించలేదూ? అంటే, చాలాకాలం వరకు అవి రాయబడలేదు. ఎవరూ ఎందుకు రాయలేదూ అంటే, ఆ భాషకు అప్పటికి లిపి లేదు. కాబట్టి -లిపి లేని ఒక మాండలిక భాష (కేవలం మాట్లాడగలిగేది) సంస్కరించబడి సంస్కృతమైంది. ఆర్యులతో పాటు ఈ దేశం వచ్చిన ఆ భాష, ఇక్కడి నాగరి లిపిని స్వంతం చేసుకుంది. నాగరి లిపిలో రాయబడుతూ వస్తూ ఉంది. నాగరిలిపిని ఉన్నతీకరించి ఆర్యులు దాన్ని 'దేవనాగరి'అని అన్నారు. ఏకంగా ఆ భాషను 'దేవభాష' అని ప్రకటించుకున్నారు కూడా! ఇక పురాతత్వ దృష్టికోణంలో చూస్తే, బుద్ధిజానికి సంబంధించి %-% అతి పురాతన శిలా శాసనాలు, కట్టడాలు, గ్రంథాలు, పత్రాలు అన్నీ దొరికాయి. కేవలం మన దేశంలోనే కాదు, చుట్టు పక్కల ఉన్న ఇతర దేశాలలో కూడా దొరికాయి. దర్శించడానికి, పఠించడానికి కూడా ఆధారాలు దొరికాయి. బ్రాహ్మనిజానికి సంబంధించిన పురాతన కట్టడాలు, పురాతన శాసనాలు, పురాతన గ్రంథాలు ఏవీ లేవు. పురాణ పాత్రలైన రాముడు, కృష్ణుడు నిజంగా బతికి ఈ దేశాన్ని పరిపాలించి ఉంటే, వారు కట్టించిన కట్టడాలు, వారు వేయించిన శాసనాలు, వారి నాణాలు, వారు వాడిన వస్తువులు వగైరా భూమి పొరల్లో ఎక్కడో దొరకాలి కదా? వారు చారిత్రక పురుషులు కాదు కాబట్టి, ఏవీ దొరక లేదు-పురాణ పురుషులు కాబట్టి, పురాణాల్లోనూ, విశ్వాసకుల విశ్వాసాల్లోనూ ఉంటారు. బ్రాహ్మనిజం కల్పించుకున్న పురాణ పాత్ర లేవీ ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా పుట్టినవి కావు. దేవ దేవతల అస్థిత్వానికి సంబంధించిన ఆధారాలు ధార్మిక భావనల్లో మాత్రమే ఉంటాయి. ప్రపంచ దేశాల్లో వేల సంఖ్యలో మతాలు ఉన్నాయి. వాటికి సంబంధించిన దేవీ దేవతల చారిత్రక ఆధారాలు దొరకవు. ఇక, బుద్ధుడు, మహా వీరుడు వంటి వారు వేరు. వారు నిజంగా ఈనేల మీద నడయాడిన వారు. వాల్మీకి రామాయణంలో బుద్ధుణ్ణి తిట్టడం ఉంది. అంటే రామాయణం రాయబడక ముందే బుద్ధుడున్నాడని తెలిసింది కదా? ఇక ఎందుకు చర్చ? ఏది ముందూ, ఏది వెనక అనేది అక్కడే తేలిపోయింది. ఇంతెందుకూ? సుమారు 70 దాకా బౌద్ధ విశ్వవిద్యాలయాలు బయటపడ్డాయి. అందులో దేశదేశాల విద్యార్థులు చదువుకున్నారని చరిత్ర చెపుతోంది. మరి బ్రాహ్మనిజానికి సంబంధించిన గురుకు లాలు, వేద పాఠశాలలు ఒక్కటి కూడా ఎందుకు బయటపడలేదూ? పైగా చదివిన వాడి నాలుక కోసి, విన్నవాడి చెవుల్లో సీసం పోసి, దేశంలోని అధిక సంఖ్యాకుల్ని విద్యకు దూరం చేశారు కదా? బుద్ధుడి, బోధిసత్యుడి, అవలోకితేశ్వర్, మహామాయ (బుద్ధుడి తల్లి) శిల్పాలు, ప్రతిమలు దేశంలోనే కాదు, విదేశాలలో కూడా లభిస్తున్నాయి. కానీ, బ్రాహ్మనిజానికి సంబంధించిన శిల్పాలు భూమి పొరల్లో దొరకలేదు. ఇప్పుడు మనం దేవాలయాల్లో చూస్తున్న ప్రతిమలన్నీ, మార్చుకున్న బుద్ధుడి ప్రతిమలో లేక ఇటీవల కాలంలో కొత్తగా చెక్కి పెట్టుకున్నవో అయి ఉంటాయి. అలనాడు బౌద్ధులు బుద్ధుడి తల్లి మహామాయ విగ్రహాలు చెక్కిపెట్టు కుంటే, వాటిని మార్చి లక్ష్మి, పార్వతి, సరస్వతి విగ్రహాలుగా ప్రకటించి, పూజల పేరుతో కొందరు జీవనాధారం వెతుక్కు న్నారు. అలాగే బోధి సత్యుడి విగ్రహాలన్నీ మార్చి విష్ణు శివుడు వంటి కల్పిత దేవతల ఆలయాలు చేసుకున్నారు. అది కూడా కొందరి జీవనాధారం కోసమే! సందర్శకులు జాగ్రత్తగా గమనిస్తే ఆయా విగ్రహాల పైన గానీ, కుడి ఎడమ వైపులో గానీ బుద్ధుడి ప్రతిమలు తప్పక కనిపిస్తాయి. బుద్ధుడు మహాపరినిర్వాణం పొందిన చోటు- ఉత్తర ప్రదేశ్‌లో గోరక్‌పూర్‌కు 33 మైళ్ల దూరంలో తూర్పున కుషీనగర్ (పాలి: కుషినార)లో ఉంది. అక్కడ బౌద్ధ శిల్పులు పడుకుని ఉన్న బుద్ధుడి శిల్పం చెక్కుకున్నారు. దాన్ని కాపీ కొట్టి కదా బ్రాహ్మణ వాదులు శేషనాగుపై పవళించి ఉన్న విష్ణు మూర్తికి రూపకల్పన చేసుకున్నారూ? ఇలా ఎన్నయినా చెప్పుకో వచ్చు. నిత్య జీవితంలో మనం వాడుతున్నది కూడా బుద్ధిస్టు- కేలండరే. బౌద్ధుల యుగాబ్ద కేలండర్‌నే తొమ్మిదో శతాబ్దం తర్వాత మాల్యా కేలండర్‌లో వాడుకున్నారు.

# కాంగ్రెస్‌లోకి త్వరలో కారు పార్టీ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, నవంబర్ 15(ప్రజా స్వేచ్ఛ**
కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు.
అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

**-ఇటీవల సీఎం ఢిల్లీ పర్యటన..**
మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం.

**-ఇప్పటికే చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్..**





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఇంకోవైపు గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే ఉన్నదన్నట్లుగా పరిస్థితి మారింది.

**-లోక్‌సభ ఎన్నికల్లో సైతం...**
ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దాదాపు అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కక పోవడం గమనార్హం.

**-మరికొద్ది రోజుల్లో...**
మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం అన్ని విజయావకాశాలను ఒడిసి పట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోని అగ్రనేతలను సైతం పార్టీలోకి తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై విధంగా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది..

# సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం..

**-మంత్రి పొన్నం ప్రభాకర్ వార్నింగ్**

**ప్రజా స్వేచ్ఛ సిద్దిపేట :** సోషల్ మీడియాలో సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం చేశారు. 87వేల ఎన్యుమారెటర్‌లను పెట్టి సర్వే జరిపిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే వల్ల ఎలాంటి నష్టం జరగదని అన్నారు. కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో ఇవాళ (శుక్రవారం) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దేశానికి దిక్సూచిగా సర్వే నిలబడుతుందన్నారు. సర్వే కావాలని కోరిన వారే నేడు కనబడటం లేదని చెప్పారు. సర్వేను అడ్డుకున్న వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అందరికీ గ్రంథాలయ వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి పాల్గొన్నారు.

**నెహ్రూ జీవిత చరిత్రను చదవాలి**
“గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు చదువుకోవడానికి ఉపయోగపడేలా చేయాలి. ఈరోజు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఎంప్లాయ్‌మెంట్ క్యాలెండర్ విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో 45 వేల ఉద్యోగాలు ఇచ్చింది. చదివిన జ్ఞానం జీవితంలో ఏదో చోట ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఏం జరుగుతుంది అనేది తెలుసుకునే వేదిక గ్రంథాలయం. సిద్దిపేట గ్రంథాలయం రాష్ట్ర గ్రంథాలయాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం. నెహ్రూ ఐఐటీ, ఎయిమ్స్, విద్యాలయాలు, సాంకేతికత రంగంలో అభివృద్ధి చేయడం వల్లనే నేడు దేశం ముందుకు వెళ్తుంది. నెహ్రూ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. బ్రాంచ్ లైబ్రరీల సంఖ్య తక్కువగా ఉంది కావాల్సిన మెటీరియల్ అందించాలి” అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.
ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాంతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకో సీనియర్ అధికారిని నియమించి ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు బాగా పండాయని బీఆర్ఎస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదని చెప్పారు. 20 మంది డిఫల్టర్‌లు ఉన్నారు.. ప్రభుత్వ బకాయిలు చెల్లించి మీరు కొనుగోలులో పాల్గొనాలని కోరారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారు..వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు..

# కార్తీక పౌర్ణమి విశిష్టత....

**ప్రజా స్వేచ్ఛ**
కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని “త్రిపురి పూర్ణిమ”, “దేవ దీపావళి” అని కూడా అంటారు. ఆశ్వయుజ అమావాస్య అంటే దీపావళి వెళ్ళిన మర్నాడు కార్తీకమాసం ప్రారంభమౌతుంది. ఇక ఆరోజు నుండి కార్తీకమాసం ముగిసేవరకూ ప్రతిరోజూ సాయంవేళ దీపాలు వెలిగించి సంరంభం చేస్తారు. ముఖ్యంగా కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి పర్వదినాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ నెల అంతా కార్తీక మహా పూరాణాన్ని పారాయణం చేస్తారు. దేవాలయాల్లో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తారు. మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవుని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు. ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ కు ఘన సన్మానం “



**ఎల్ బీ నగర్ ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి నవంబర్ 15:**
ఐ ఎస్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు నాగరి గారి దాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మలక్ పేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కోట్ల శ్రీనివాస్ ను తన నివాసంలో కలిసి శాలువాలు,గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు పాల్గొని శాలువలు బోకెలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ నాయక్, ఎస్టీ సెల్ కన్వీనర్ స్టేట్ ఈస్లావత్ కిషన్ నాయక్ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. శంకర్ నాయక్ వద్త్యరమేష్ దేవి జె పంతు నాయక్ వెంకటస్వామి బట్టు .జగన్ తదితరులు పాల్గొన్నారు

# అమెరికా అందాల పోటీల్లో తెలంగాణ అమ్మాయి



**ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్:నవంబర్ 15**
అమెరికాలో ప్రవాస భారతీయుల హవా అన్నిరంగంల్లో కనబరుస్తున్నారు. తాజాగా నల్లగొండ జిల్లా చండూరు. మండల కేంద్రానికి చెందిన ప్రవాస భారతీయురాలు బావండ్ల రిషితకు మిస్ ఫిలాంత్రఫీ యూనివర్స్ 2024-2025 అవార్డు లభించింది. ఈ నెల 11న వాషింగ్టన్ లో జరిగిన అందాల పోటీలో పాల్గొని,నిన్న గురువారం అవార్డు అందుకున్నట్లు ఆమె తండ్రి మాణిక్యం తెలిపారు. బావండ్ల రామ లచ్చయ్య, సత్యమ్మ దంపతుల మూడో కుమారుడే బావండ్ల మాణిక్యం. 14 సంవత్సరాల క్రితం అమెరికాకి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## నేడు హయత్ నగర్ కోర్ట్ లో బార్ అసోసియేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న జిల్లా జడ్జి



**హయత్ నగర్ ప్రజా స్వేచ్ఛ నవంబర్ 15:**
హయత్ నగర్ బార్ అసోసియేషన్ నిర్మాణం పనులకు శనివారం నాడు రంగారెడ్డి జిల్లా జడ్జ్ ఎస్ , శశిధర్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ తెలిపారు,హయత్ నగర్ కోర్టు ను సందర్శించిన న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు బాచిరెడ్డి సాయిరెడ్డి, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ లు,కలిసి హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ బిల్డింగ్ ను నూతనంగా నిర్మించుటకు న్యాయవాదుల పరస్పర సహకార సంఘం విడుదల చేసిన 7 లక్షల 50 వేల రూపాయల కు సంబంధించిన పత్రాలను అందజేసి, అదేవిధంగా స్థల పరిశీలన చేశారు, అందులో భాగంగా జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు,ఈ సందర్భంగా హయత్ నగర్ కోర్టు కార్యనిర్వాహక సభ్యులు మరియు ప్రాక్టీస్ చేసే న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ,న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు బాచిరెడ్డి సాయి రెడ్డి ,కోర్టు సూపరిండెంట్ ధార రాములు ,లైబ్రరీ సెక్రెట సరీ మేకల సతీష్ ,గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్ ,లేడీస్ సెక్రటరీ తూము సరిత ,కార్యవర్గ సభ్యులు అవనగంటి నాగిరెడ్డి, వేదం సాయి కృష్ణ, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి మరియు సీనియర్ న్యాయవాది రమణ, చిట్టి సతీష్ గౌడ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నగా శని వారం జరిగే శంకుస్థాపన

# 9కోట్లు విడుదలకు డాక్టర్ మురహరి బుద్దారం కృషి ....!


-రేవంత్ రెడ్డి పాలనపై హర్షం వ్యక్తం...!
-ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు...!
-ఐఎన్టియుసి ఫెడరేషన్ కు ధన్యవాదములు..ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
-ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల ఆనందం వ్యక్తం...!ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన డాక్టర్ మురహరి బుద్దారం...!
-విద్యా కమిషనర్ కు ధన్యవాదములు తెలిపిన ఐఎన్టియుసి (ఎఫ్)
-కమీషనర్ ఆదేశాలపై వెల్లువెత్తిన ప్రశంశల వర్షం...!



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ నవంబర్ 15, 2024:** తెలంగాణ రాష్ట్ర గతపాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితంతో ఆటలాడుతూ అస్తవ్యస్త నిర్ణయంతో వారి బ్రతులను చిన్నభిన్నం చేస్తూ గల్లీకి ఒక ఏజెన్సీని సృష్టించి కుప్పలు తెప్పులుగా ఏజెన్సీలను వారికి నచ్చిన మెచ్చిన చోట మోట వారికి అప్పజెప్పి నిరుద్యోగుల బ్రతుకులతో ఆటలాడినట్టుగా సుస్పష్టం అవుతుంది. ఎందుకంటే పెద్ద జిల్లా ఉంటే లేదా రెండు చిన్న జిల్లా అయితే ఒక్క ఏజెన్సీని ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి నిధులు సమయానికి సమకూరినా సమకూరక పోయినా ఉద్యోగం చేసే వారికి నెల మొదటి రోజు జీతం పడేలా చేయకుండా మితిమీరిన కమీషన్లు ఇచ్చి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టం దోచుకునేలా ఓ దరిద్రపు విధానం అమలు చేయటం జరిగింది. ఇట్టి విషయంపై మోడల్ స్కూల్ ఉద్యోగులు ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం దృష్టికి తీసుకొని రాగ ఈ అంశంపై విద్యా కమీషనర్ నర్సింహా రెడ్డిని కలిసి గత శుక్రవారం తెలియజేయటం జరిగింది. వెంటనే స్పందించిన కమీషనర్ సీఎం రేవంత్ రెడ్డి విద్య అంశంపై చాలా సీరియస్ గా పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం మాకు అడ్వాన్స్ గానే నిధులు సమకూర్చింది. ఎక్కడ లోపం ఉందో తెలుసుకుంటానని వెంటనే కొందరు జిల్లాల కలెక్టర్ లతో మాట్లాడి గత ఆరు నుండి ఎనిమిది నెలలుగా వీరికి జీతాలు ఇవ్వకపోతే ఎలా పనిచేస్తారు. ఎక్కడ లోపంఉంది రెండు రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. ఆ తదుపరి గత సోమ మంగళవారంలలో తొమ్మిది కోట్ల రూపాయలు ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఖాతాల్లో జమ కావటంతో వారు సీఎం రేవంత్ రెడ్డి కి, కమీషనర్ నరసింహా రెడ్డి కి, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అదేవిధంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు ఒంటి పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించాలి

-బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి
-ఇ. రఘునందన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలల హక్కుల సంక్షేమ సంఘం



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ నవంబర్ 15:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు అందరికీ కంటి పరీక్షలు, ఒంటి పరీక్షలు నిర్వహించాలని ఆన్లైన్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసినట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. రఘునందన్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుచున్న పిల్లలు ప్రత్యేకంగా కంటి చూపు, రక్తహీనత, థైరాయిడ్, డెంటల్, విటమిన్ డి లోపం, హృదయ సంబంధమైన సమస్యలతో బాధపడుతున్నారని పిల్లల్లో ఉన్న ఇలాంటి ఆరోగ్య సంబంధమైన సమస్యలు ముందుగానే గుర్తిస్తే వాటి నివారణ సులభతరం అవుతుందని వారు ప్రభుత్వానికి సూచించారు. ఆరోగ్య తెలంగాణ సాకారం అవ్వాలంటే బడి పిల్లల ఆరోగ్యం కూడా ముఖ్యమైనదని వారన్నారు. అందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులందరికీ మెడికల్ టెస్టులు చేయించి ఆయా విభాగాల వైద్యులచే చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని, దీనికి కొనసాగింపుగా ప్రతి మూడు నెలలకు ఓ సారి సాధారణ చెకప్ చేయాలనీ వారు కోరారు. ఇ. రఘునందన్, (9866102962) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలల హక్కుల సంక్షేమ సంఘం

# లగచర్ల దాడిలో మొదటి ముద్దాయి కేటీఆరే.

-చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే
-టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం.




**కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ నవంబర్ 15:** తెలంగాణ సమాజం ఎప్పటికీ కేటీఆర్ ఆడే నికృష్ట రాజకీయ క్రీడను సహించదు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో నికృష్టమైన రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారని, అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ అనువనువు ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడమే ఎజెండాగా బిఆర్ఎస్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం మీకు ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చగొడుతున్నారని, గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా కేటీఆర్ లగచర్ల కుట్ర చేసారని అన్నారు. మల్లన్నసాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని, పదేండ్లు రాష్టంలో అప్రకటిత ఎమర్జెన్సీ బిఆర్ఎస్ అమలు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరితో అయిన మాట్లాడారా, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్ ను నమ్మడం లేదన్నారు, అభివృద్ధిని అడ్డుకోవడానికి కేటీఆర్ నీచాతి నీచమైన కుట్రలకు పాల్పడుతున్నాడని, దళిత, గిరిజన, బీసీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడానికీ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొడంగల్ లో భూ సేకరణ జరుపుతుందని అన్నారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్ లో తీసుకురావడం ప్రభుత్వ ఆలోచనని, పరిశ్రమలు వస్తే తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల నష్టపోతున్న బీసీలు.

-జాజుల లింగంగౌడ్
-బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ** 6 శాతం జనాభా లేని అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు కేటాయించి బీసీల నోటి కాడి ముద్ద లాక్కున్న బీజేపీ ప్రభత్వం యొక్క తీరును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా దుయ్యబట్టారు. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ బీసీల ద్రోహులని బీసీ సంక్షేమ సంఘం గుర్తిస్తుంది . బీసీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులకు ఈడబ్ల్యూఎస్ కోటాలో అగ్రవర్ణాలు ఉద్యోగాలు పొందటం ఏంటని మేము బీసీలుగా ప్రశ్నిస్తున్నాం పేరుకే ఎస్సీ ఎస్టీ బీసీ లకు రిజర్వేషన్లు, నిజానికి అత్యధిక రిజర్వేషన్ లు పొందుతున్న అగ్రవర్ణాలు ఉదాహరణకు మొన్న విడుదలైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పోస్టుల ఫలితాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వారికి– 627 ర్యాంక్ కి జాబ్ వస్తే బీసీ.బీ 387 ర్యాంక్ కి జాబ్ రాలేదు..మొత్తం అగ్ర కులాల జనాభాలో 6% మంది ఉద్యోగాలకు పోటీ పడితే మొత్తం ఉద్యోగాలలో 17% ఉద్యోగాలు పొందారు..గ్రూప్ – 4 ఉద్యోగాలలో ఈడబ్ల్యూఎస్ లో 365 ర్యాంక్ కి జాబ్ వస్తే బీసీ బీ కి 120 ర్యాంక్ కి జాబ్ రాలేదు బీసీ డీ కి 160 ర్యాంక్ కి జాబ్ రాలేదు టీచర్ ఉద్యోగాలలో కూడా ఇదే మాదిరిగా జరిగిన విషయం విధితమే..

# ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు






-కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో ప్రతిష్ట ఉంది
-కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు చేయడం శుభప్రదం
-పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**మేడిపల్లి, ప్రజా స్వేచ్ఛ నవంబర్ 15:** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముడంపల్లి పరిధిలో గల తాజ్ పూర్ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తుంగతుర్తి రవి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ సత్కారాలను స్వీకరించారు. దర్శన అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో విశిష్టత ఉందన్నారు.. ఈ రోజున ప్రత్యేక పూజలు చేయడం శుభప్రదమని ఆనందం వ్యక్తం చేశారు.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు ఆరోగ్యం, శాంతి, సిరిసంపదలు కలగాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు... అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఆయన.. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ, సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు.. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ 20వ డివిజన్ కార్పొరేటర్ కవిడె పోచయ్య, 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, తాజ్ పూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉపసర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, యాదాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గిరిప్రసాద్, సాయిలు, మహేష్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు..

# కార్తిక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి జగదీష్ రెడ్డి దంపతులు..



**ప్రజా స్వేచ్ఛ సూర్యాపేట నవంబర్ 15:** పౌర్ణమి సందర్భంగా సూర్యపేట జిల్లాలోని జాజిరెడ్డిగూడెం (మం) అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా జరుగుతున్న స్వామివారి కళ్యాణ వేడుకలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి– సునీత దంపతులు, తుంగతూర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ – కమల దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరువురు దంపతులకు ఆశీర్వచనం చేశారు. ఈ వేడుకల్లో భక్తులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురంలో వైభవంగా కంఠ మహేశ్వర ఉత్సవాలు

**ప్రజా స్వేచ్ఛ సంస్థాన్ నారాయణపురం నవంబర్ 15:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థానం నందు కంఠ మహేశ్వర సురమాంబ కళ్యాణం మహోత్సవంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డా బురా నర్సయ్యా గౌడ్,బి.సి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గౌడ పెద్దలు,బందు మిత్రుల గ్రామ ప్రజల మధ్య వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.



ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్, గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్, గీతాపనివారాల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య, మొగుదాల సత్తయ్య, పాల కుర్ల యాదయ్య, పాలకుర్ల సతీష్, మారగొని వెంకటేష్, నీళ్ల రాజు, దూసరి వెంకటేష్, నీళ్ల శ్రీశైలం, బొమ్మని రఘు, గణేష్, లింగస్వామి, రాజు, రాపర్తి నిఖిల్ గౌడ నాయకులు పాల్గొన్నారు.

## బిజినెస్

# త్వరలో మార్కెట్లోకి హెచ్ఎండీ పల్స్ 2 ప్రో.. ఇవీ డిటెయిల్స్..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హెచ్ఎండీ తన హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ను త్వరలో మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ ఫోన్ యూనీసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 20వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఏడాది ప్రారంభంలో హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ యూనిసోక్ టీ606 ఎస్వోసీ ప్రాసెసర్, 6.65 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. బ్లాక్ ఓషన్, గ్లేసియర్ గ్రీన్, ట్విలైట్ పర్పుల్ రంగుల్లో లభించే హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ ధర రూ.16 వేలు (180 యూరోలు) పలికింది. తాజాగా మార్కెట్లోకి రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ఎల్ఈడీ ఫ్లాష్ తోపాటు స్క్వేర్ షేప్డ్ కెమెరా ఐలాండ్ ప్లస్ డ్యుయల్ రేర్ కెమెరా ఉంటాయి. త్వరలో రానున్న హెచ్ఎండీ




పల్స్ 2 ప్రో ఫోన్ బ్లూ, గ్రీన్, ఎల్లో కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐపీఎస్ ఎల్సీడీ హెచ్డీం డిస్ ప్లే, యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. 20 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో రానున్నది

## ఎస్బీఐ వడ్డీరేట్ల పెంపు

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ రుణ గ్రహీతలకు షాకిచ్చింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని ఐదు బేసిస్ పాయింట్లు పెంచింది. ఎంపిక చేసిన కాలపరిమితి కలిగిన రుణాలపై మాత్రమే వడ్డీరేట్లను సవరించింది. దీంట్లోభాగంగా ఏడాది కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును 0.05 శాతం సవరించడంతో రేటు 9 శాతానికి చేరుకున్నది. ఈ రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. మూడు, ఆరేండ్ల కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును ఐదు బేసిస్ పాయింట్లు సవరించిన బ్యాంక్.. నెల, రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై వడ్డీని యథాతథంగా ఉంచింది. గత కొన్నిరోజుల్లో ఎంసీఎల్ఆర్ని రెండు సార్లు సవరించింది.

## మెర్సిడెజ్ బెంచ్ కార్లు ఇక పిరం.. జనవరి నుంచి మూడు శాతం ధర పెంపు..!



ముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ -బెంజ్ కార్లు పిరం కానున్నాయి. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి అన్ని మోడల్ కార్ల ధరలు రూ.మూడు శాతం వరకూ పెరుగుతాయని మెర్సిడెజ్ బెంజ్ ప్రకటించింది. ఇన్ పుట్ కాస్ట్స్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఆపరేషనల్ ఖర్చులు పెరిగిపోవడం వల్లే కార్ల ధరలు పెంచక తప్పడం లేదని మెర్సిడెజ్ బెంజ్ పేర్కొంది. దీని ప్రకారం మెర్సిడెజ్ బెంజ్ జీఎల్సీ పై రూ.2 లక్షలు, టాప్ హై ఎండ్ మెర్సిడెజ్ %--% మే బ్యాచ్ ఎస్ 680 లగ్జరీ లిమోసిన్ ధర రూ. 9 లక్షలు పెరుగుతుందని ఓ ప్రకటనలో మెర్సిడెజ్ బెంజ్ తెలిపింది.

# స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్తో ఎలక్ట్రిక్ హెూండా యాక్టీవా.. 27న ఆవిష్కరణ..

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) త్వరలో ఆవిష్కరించనున్న ఎలక్ట్రిక్ స్కూటర్ టీజర్ విడుదల చేసింది. స్విమ్ ఆర్మ్ మౌంటెడ్ యూనిట్గా కనిపిస్తుంది. అత్యధికంగా ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్లు మిడ్ డ్రైవ్ పర్మినెంట్ మ్యాగ్నటిక్ సింక్రోనస్ (పీఎంఎస్) మోటార్ వాడతారు. పలు ఈ-స్కూటర్లలో బీఎల్డీసీ హబ్స్, స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్లు వాడతారుబజాజ్ చేతక్ ఈవీ, హీరో మోటో కార్ప్ వారి విదా వీ1 వంటి స్కూటర్లలో స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ స్కూటర్లు ఉన్నాయి. బజాజ్ ఆటో, హీరో మోటో కార్ప్ దారిలోనే హెూండా పయనిస్తోంది. హెూండా యాక్టీవా ఎలక్ట్రిక్ స్కూటర్ను మార్కెట్లోకి తెస్తున్నది. ఈవీ స్కూటర్ తయారీలో సంక్లిష్టతను, విద్యుత్ బదిలీ నష్టాన్ని స్వింగ్ ఆర్మ్



మౌంటెడ్ మోటార్ తగ్గించేస్తుంది. అందుకోసం బెల్ట్ డ్రైవ్ లేదా చైన్ డ్రైవ్ పీఎంఎస్ మోటార్ తో వస్తుందీ హెూండా యాక్టీవా ఎలక్ట్రిక్ స్కూటర్. నూతన ఎలక్ట్రిక్ స్కూటర్ యాక్టీవాకు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ తోపాటు డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, నేవిగేషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. వీటితోపాటు కనెక్టెడ్ టెక్ వయా ప్యాక్స్ అందిస్తోంది హెూండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్. కర్ణాటకలోని నర్సాపురాలో డెడికేటెడ్ ఈవీ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామని గతేడాదే ప్రకటించింది హెూండా మోటార్ సైకిల్స్. ఈ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్లో 2030 నాటికి పది లక్షల యూనిట్లు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. స్వాప్ స్వాపబుల్ బ్యాటరీ అండ్ ఫిక్స్డ్ బ్యాటరీ పవర్డ్ ఎలక్ట్రిక్ స్కూటర్ల ప్లాట్ ఫామ్ పై ఎలక్ట్రిక్ యాక్టీవా రూపుదిద్దుకుంటున్నది. హెూండా మోటార్ సైకిల్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ ఫిక్స్డ్ బ్యాటరీతో వస్తుందని భావిస్తున్నారు. హెూండా మొబైల్ పవర్ ప్యాక్ ఈ ఆధ్వర్యంలో స్వాపబుల్ బ్యాటరీ ఆప్షన్తో మరిన్ని కమర్షియల్ అప్లికేషన్స్ సిద్ధం చేయాలని హెూండా యోచిస్తున్నది. ఈ నెల 27న హెూండా మోటార్ సైకిల్స్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించడానికి రంగం సిద్ధం చేస్తున్నది.

# ప్రోకబడ్డీ లీగ్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ జోరుకు బ్రేక్

### -యూపీ యోధాస్తో చేతిలో ఓటమి

ప్రోకబడ్డీ లీగ్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ జోరుకు బ్రేక్ పడింది. నాలుగు వరుస విజయాలనంతరం పరాజయాన్ని చవిచూసింది. నొయిడా వేదికగా గురువారం యూపీ యోధాస్తో జరిగిన మ్యాచ్లో 34-40 తేడాతో ఓటమిపాలైంది. అయితే మ్యాచ్ మధ్యలో కెప్టెన్ పవన్ సెహ్రావత్ గాయం కారణంగా కోర్టును వీడటం తెలుగు టైటాన్స్కు ప్రతికూలంగా మారింది. 12 నిమిషంలోనే పవన్ గాయంతో మ్యాచ్కు దూరమయ్యాడు. కెప్టెన్ దూరమైనప్పటికీ తెలుగు టైటాన్స్ గొప్ప పోరాటపటిమ చూపించింది. తొలి అర్ధభాగంలో యూపీ యోధాస్పై 20-16తో పైచేయి సాధించింది. ప్రత్యర్థి జట్టును ఒక్కసారి ఆలౌట్ చేసింది. అయితే సెకండ్ హాఫ్లో తడబడింది. ప్రత్యర్థి దూకుడు ముందు నిలవలేకపోయింది. రెండు సార్లు ఆలౌటై పాయింట్లను సమర్పించుకుంది. యూపీ యోధాస్ జట్టులో భవానీ రాజ్పుత్ 12 పాయింట్లు,



భరత్ 11 పాయింట్లతో సత్తాచాటాడు. తెలుగు టైటాన్స్లో విజయ్ మాలిక్ 15 పాయింట్లతో పోరాడాడు. ఈ సీజన్లో ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్లు ఆడిన తెలుగు టైటాన్స్ అయిదు విజయాలు సాధించింది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. కాగా, నొయిడా వేదికగా జరిగిన మరో మ్యాచ్లో తమిళ్ తలైవాస్పై యు ముంబా 35-32 పాయింట్లతో విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి తమిళ్ తలైవాస్ను చిత్తు చేస్తూ పాయింట్లు కొల్లగొట్టింది. ఫస్ట్ హాఫ్ ముగిసేసరికి 23-12 పాయింట్లతో భారీ ఆధిక్యంలో నిలిచింది. అయితే సెకండ్ హాఫ్లో తమిళ్ తలైవాస్ గొప్పగా పుంజుకుంది. రైడింగ్, ట్యాకిల్లో సత్తాచాటుతూ తిరిగి పోటీలోకి వచ్చింది. కానీ అంతిమంగా విజయతీరాలకు చేరలేకపోయింది. తమిళ్ తలైవాస్ జట్టులో మొయిన్ 10 పాయింట్లతో పోరాడాడు. యు ముంబా జట్టులో మంజీత్ 10, అజిత్ చౌహన్ 8 పాయింట్లతో సత్తాచాటారు. కాగా, ఇవాళ రాత్రి 8 గంటలకు బెంగాల్ వారియర్స్తో పట్నా పైరేట్స్, జైపుర్ పింక్ పాంథర్స్తో గుజరాత్ జెయింట్స్ తలపడనుంది.

# ఒకే ఇన్నింగ్స్లో 10 వికెట్లు

రంజీ ట్రోఫీలో చరిత్ర సృష్టించిన అన్షుల్ కాంబోజ్

హర్యానా స్టార్ ఫాస్ట్ బౌలర్ అన్షుల్ కాంబోజ్ ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్లో కేరళపై ఒక ఇన్నింగ్స్లో మొత్తం 10 వికెట్లు పడగొట్టి అద్వితీయమైన ఫీట్ సాధించాడు. శుక్రవారం లాహ్లీలోని చౌదరి బన్సీ లాల్ క్రికెట్ స్టేడియంలో కేరళ, హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో ఈ ఫాస్ట్ బౌలర్ ఈ అద్భుతం నమోదు చేశాడు. రంజీ ట్రోఫీలో ఒక ఇన్నింగ్స్లో మొత్తం 10 వికెట్లు తీసిన మూడో బౌలర్గా అన్షుల్ కాంబోజ్ 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. 23 ఏళ్ల బౌలర్ కేరళ బ్యాటర్స్ ను కేవలం 49 పరుగులు ఇచ్చి 10 వికెట్లు తీసుకున్నాడు. అన్షుల్ కాంబోజ్ అద్భుతమైన స్పెల్తో కేరళ మొదటి ఇన్నింగ్స్లో 291 పరుగులకు ఆలౌటైంది. రంజీ ట్రోఫీ చరిత్రలో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్ ప్రేమంగుసు మోహన్ ఛటర్జీ. ఆయన 1956-57 సీజన్లో బెంగాల్ తరఫున రికార్డు



సృష్టించాడు. 1985-86 ఎడిషన్లో విదర్భతో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ తరపున ప్రదీప్ సుందరం ఒక ఇన్నింగ్స్లో 10 వికెట్లు పడగొట్టాడు. ఓవరాల్గా, ఫస్ట్క్లాస్ క్రికెట్లో 10 వికెట్లు తీసిన ఆరో భారత బౌలర్గా కాంబోజ్ నిలిచాడు. ఈ జాబితాలో వెటరన్ లెగ్ స్పిన్నర్లు అనిల్ కుంబ్లే, సుభాష్ గుప్తే, దేబాశిష్ మొహంతీలు కూడా ఉన్నారు.

## స్పోర్ట్స్

## ఆల్టైమ్ రికార్డ్స్పై కన్నేసిన అర్ష్దీప్ సింగ్




సౌతాఫ్రికా గడ్డపై సంచలన ప్రదర్శన కనబరుస్తున్న టీమిండియా స్టార్ పేసర్ అర్ష్దీప్ సింగ్.. ఆల్టైమ్ రికార్డ్స్పై కన్నేసాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్లో మూడు మ్యాచ్ల్లో అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేసిన అర్ష్దీప్ సింగ్.. ఇప్పటికే అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు సాధించిన భారత పేసర్గా నిలిచాడు. ఈ క్రమంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు భువన్వేశర్ కుమార్లను అర్ష్దీప్ సింగ్ అర్ష్దీప్ సింగ్ సాధించాడు. తొలి మూడు మ్యాచ్ల్లో రెండు గెలిచిన టీమిండియా.. సిరీస్ విజయంపై కన్నేసింది. శుక్రవారం రాత్రి 8.30 గంటలకు ప్రారంభమయ్యే నాలుగో టీ20లో ఆతిథ్య సౌతాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్లో గెలిస్తే భారత్కు సిరీస్ దక్కనుంది. ఓడితే మాత్రం సమం కానుంది. దాంతో ఈ మ్యాచ్పై సర్వత్రా ఆసక్తినెలకొంది. అయితే చివరి టీ20లో అర్ష్దీప్ సింగ్ 5 వికెట్లు తీస్తే రెండు ఘనతలను తన ఖాతాలో వేసుకోనున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అర్ష్దీప్ సింగ్ ఇప్పటివరకు 59 మ్యాచ్లు 92 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్గా.. తొలి పేసర్గా కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. 80 మ్యాచ్ల్లో చాహల్ఈ ఫీట్ సాధించాడు. సౌతాఫ్రికాతో చివరి మ్యాచ్లో అర్ష్దీప్ సింగ్ 5 వికెట్లు తీస్తే చాహల్ను అధిగమిస్తాడు. అంతేకాకుండా అంతర్జాతీయ టీ20ల్లో ఒకే క్యాలెండర్ ఇయర్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్గా గుర్తింపుపొందుతాడు. ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్ పేరిట ఉంది. అతను 2022లో 32 మ్యాచ్లు ఆడి 37 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది అర్ష్దీప్ సింగ్ 17 మ్యాచ్లు ఆడి 33 వికెట్లు తీసాడు. సౌతాఫ్రికాతో జరిగే నాలుగో టీ20నే ఈ ఏడాది టీమిండియా ఆఖరి టీ20. ఈ మ్యాచ్లో అర్ష్దీప్ సింగ్ ఐదు వికెట్ల ఘనతను అందుకుంటే భువీ రికార్డును అధిగమిస్తాడు. అర్ష్దీప్ సింగ్ 2022లో 33, 2023లో 26 వికెట్లు తీసాడు.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492